# సోదర మానవుడు

"అమ్మా! గుప్పెడు బియ్యం పెట్టించండి అమ్మగారూ! దిక్కులేని వాణ్ణండి మారాజా!" అంటూ వీధి గుమ్మందగ్గిర గోసిగాడు అరుస్తున్నాడు.

వసారాలో కుర్చీలమీద కూర్చుని రామప్రభు, అతని స్నేహితుడు సులోచనమూర్తి బాతాఖానీ కొడుతున్నారు.

రామప్రభు ఇంటి యజమాని, అతను గోసిగాడు వేస్తూన్న కేకలు విన్నాడు. తమ సంభాషణకి అంతరాయం కలుగుతుందని, పైగా ముష్టివాడు అలన పాలన లేకుండా మొత్తుకొంటూంటే అది మర్యాద అని తన మిత్రుడు భావించడని, అభిప్రాయపడి "పొద్దున్న ఆరు మొదలు రాత్రి పదింటిదాక వీళ్ళ గోలే కదా! ఈ ముష్టివాళ్ళ పోరు ఇదైపోను. ఎంతకని ఆలోచించడం! అటు గవర్నమెంటువారికే అక్కర లేకపోయె?" అన్నాడు.

మిత్రుడు "ఈ బాధ అన్నిచోట్లా ఉన్నదే! ఇచ్! ఇచ్" అని విచారించేడు.

గోసిగాడు మొర్ర వదలలేదు.

రామప్రభు వాడివైపు చూసేడు. గోసిగాడు వల్లగా సిద్దిలాగున్నాడు. వాడు నమ్రతగా నిలబడగా అంత ఒళ్ళుదాచుకొంటూన్నవాడిలాగు కనబడ్డాడు. వాడి ఒంటిమీద ఒక చిరుగులచొక్కా, ఒక గోచీ ఉన్నాయి. చేతినుంచి జోలె వేలాడుతూంది.

రామప్రభు తనవైపు చూస్తూండడం చూసి గోసిగాడు "ఇంత వేయించండి ధర్మరాజులు!" అన్నాడు.

రామప్రభు లేచి వాడిదగ్గరకి వెళ్ళేడు. "ఇక్కడ పెద్దమనుష్యులం మాట్లాడుకొంటూంటే అట్లాగు గాడిదలాగు అరుస్తావేమి? నీకు బుద్ధిలేదుట్రా" అని చీవాట్లు వేశాడు.

గోసిగాడు "మీపాదాలకు దండమండి బాబయ్యా!" అన్నాడు.

"ఒరే! నీకు సిగ్గులేదుట్రా! కారుదున్నపోతులాగున్నావే! కోస్తే పదితలుపుచెక్కలవుతావు! కూలినాలి చేసుకొని బతకరాదుట్రా!"

గోసిగాడు ఏదోజవాబు చెప్పబోయేడు.

"పోరా! పో" అంటూ రామప్రభు మరి ఆవైపు చూడకుండా వచ్చి కుర్చీమీదకూర్చున్నాడు. మిత్రుడైన సులోచనమూర్తితో "ఈ ముష్టి వెధవలు ఉటి టక్కరి వెధవలోయ్! ఇంగ్లాండులో ముష్టెత్తుకో కూడదని ఒకరూలు ఉంది. అప్పటికీ పోలీసు వాళ్ళని ఏమార్చి ముష్టెత్తుకొంటూనే ఉంటారు. కాని చాల కొద్దిమంది. ఒక ముష్టివాడు దిక్కులేనిచావుచావగా వాడున్న గూభ్యాన్ని వెతికేరుట! కొన్ని లక్షల పౌండ్లధనం కనబడిందట! అప్పుడప్పుడు మనదేశం పత్రికలలోకూడ రాస్తూంటారు. ఒకొక్కడి దగ్గిర వెతకబోతే బోలెడంత ధనం దొరికిందని. ఆ మధ్య నాగపూరులో ముష్టివాళ్ళ ఆదాయాన్నిగురించి పరిశోధించి లెక్కలు బైటపెట్టేరు. వీళ్ళలో కొందరు మోతుబరులున్నారట! ఇక్కడ కొందరు ముష్టివాళ్లు తాము దండుకొన్న బియ్యం నల్లబజారురేట్లకి అమ్ముకొని డబ్బుచేసుకొంటుంటారు. మనమిచ్చిన గుడ్డముక్కలూ అమ్ముకొంటారు. భిక్షాటన ఒక లాభసాటి వృత్తి" అని భాషించేడు.

"ఔను ఔను!" అంటూ తల ఊపేడు సులోచనమూర్తి.

శ్రీ టేకుమళ్ల కామేశ్వరరావు

గోసిగాడికి ఒక ముక్కైనా అర్థం కాలేదు. కాని "ఇక్కడ ఏమీ పింగదు" అనుకుంటూ ముందడుగు వేశాడు.

వాడు మరొక గుమ్మం ఎక్కేడు. ఇంటి కటకటాలలోంచి కుక్క బొంయి మంది. దానికంటె వాడు గట్టిగా అరవడం మొదలు పెట్టేడు.

అలంకరించుకొని, బుట్టబొమ్మలాగు ఊపుకుంటూ ఒక యిల్లాలు ఇవతలకి వచ్చినది. "పో! కూలీనాలి చేసుకో! కన్నులేని వాడికి, కాలు చెయ్యిలేని వాడికీ ముష్టే, నీకూ ముష్టే? ఇహ మాబోటివాళ్ళం బతకక్కరలేదు! కూలినాలి చేసుకో, పో!" అంటూ కసిరివేసి ఒళ్ళు ఊపుకొంటూ ఇంటిలోకి వెళ్ళింది.

గోసిగాడు పక్క ఇంటి గడపదగ్గరికి వెళ్ళేడు. ఇంటిలోపల ఎక్కడో పనిచేసుకొంటూన్నట్లుగా కనబడింది. వాళ్ళకి తన కేక అందాలి కదా అని పొలికేకలు పెట్టేడు.

జ్ఞానమూర్తి ఇవతలకి వచ్చేడు. ముష్టివాణ్ణి చూసి విచారించేడు. "ఒరేయి నీబతుకులో కొత్తేమీ లేదు. ఇతర దేశాలలో లక్షలకొద్ది నిరుద్యోగులుంటే, మన దేశంలో కోట్లకొద్ది ఉన్నారు.' ఆరు కోట్లమంది ఉన్నారని ఒకప్పటి అంచనా! ఇది ఒక్క దేశ సమస్యేకాదు. అంతర్జాతీయసమస్యగా పరిణమించింది. పాశ్చాత్యులు మూడు వందలేళ్ళపాటూ, అమెరికన్లు స్పానిష్ యుద్ధకాలంనుంచీ, ఇతరదేశాల ధనం కొల్లగొట్టడంవల్ల ఈ సమస్య బయలుదేరిందని కొందరు బుద్ధిమంతులంటారు. అది కర్ణకఠోరంగా ఉందని మరికొందరిఅభిప్రాయం. ఇదంతా నీకు చెప్తే మట్టుకేమి తెలుస్తుంది! ఏదైనా ఇది ఇంతటిలో తేలే సమస్య కాదని మాత్రం తెలుసుకో! దీని కెవ్వడూ ఏమీ చెయ్యలేడు. నాబోటివాడు అసలు చెయ్యలేడు. దయచెయ్యి మరి!" అంటూ ఇంటిలోకి చక్కాపోయేడు.

గోసిగాడికి ఏదీ అర్థంకాలేదు కాని ఇక్కడ పలకదని మాత్రం గ్రహించి ముందడుగు వేసేడు.

వాడు ముందు వాకిలి దాటి లోపలి గుమ్మందగ్గరకి వచ్చేడు.

తమలపాకులు నములుతూన్న శాయాజీ విసవిస ఇవతలకి వచ్చేడు.

"వెధవా! లోపలికే వస్తావుట్రా!

వీధిలో పడి చావు! ఎవరేనా కనబడితే 'ముష్టి ముష్టి' అని పొట్టచూపిస్తావూ, లేకపోతే చేతికేదో లంకించుకొని ఉడాయిస్తావూ! అక్కడికి చావు మొదట!" అన్నాడు.

గోసిగాడు "ఇన్ని గింజలు వేయించండి మారాజా!" అని బతిమాలేడు.

"మొదట వీధిలోకి తగలపడరా అంటూంటే!"

గోసిగాడు వీధి గుమ్మంచేరి "ఒక పాతచొక్కా ధర్మం చేయించండి ధర్మపెబువులు!" అన్నాడు.

"ఒరేయి నేను నీకు ఒక్క గింజ వెయ్యను? ఒక్కదమ్మిడీ ఇయ్యను! ఒక్క గుడ్డ ముక్క పడెయ్యను! నీకు కావలిస్తే పని పాట్లు చూపిస్తాను. ఒళ్లువంచి పనిచేసుకో! నలుగురికీ ఇచ్చినట్టే కూలి డబ్బులు నీ మొహాన్ని కొడతాను. ఏమి, రేపటినుంచి పనిలోకి వస్తావా?" అని అడిగేడు.

గోసిగాడు బిత్తరపోయేడు.

"అలాగు చూస్తావేమిటిరా దేభ్యం!"

'రెండుగింజలు వేయించండి మారాజా!'

"ససేమిరా వెయ్యనని నీకు మొదటే చెప్పేను కాదుట్రా! కావలిస్తే పనిచూపిస్తాను చెయ్యి!"

ఎన్నికల ప్రచారాలు ప్రుమ్మరంగా జరుగుతున్న రోజులవి. వివిధ పార్టీలవారు ఒకరికంటె ఒకరు తామే ఎక్కువగా ప్రజల బాగులు కోరే పక్షంవారమని ఋజువు చేసుకోవాలని నానా యాతనలు పడుతున్నారు.

అలాంటి సందర్భంలో ఒకానొక వూళ్ళో ఒక పార్టీకి చెందిన ప్రముఖుడొకడు వేదికనెక్కి వుద్రేకపూరితంగా వుపన్యాసం యిచ్చాడు. ఉపన్యాసం ముగియవస్తున్నప్పుడు ఎందుకైనా మంచిదని "ఇంతసేపూ మీ అందరి కాలాన్నీ పనిపాటలను పాడుచేసిన యీ దీనుణ్ణి మన్నించండి." అన్నాడు—ఎంతో వినయవిధేయతలు వుట్టిపడేటట్లు.

ముందువరసల్లో కూర్చొన్న యువకు డొకడు చివాలున లేచి "దానికేం ఫరవాలేదులెండి. పనీ పాటా వున్న బుద్ధిమంతు లందరూ వూళ్ళోనే వుండిపోయారు. ఎటు వచ్చీ ఏ పనీ లేని నాబోటి సోమరిపోతులే మీ వుపన్యాసం వినటానికి యిక్కడ పోగయ్యాం" అని సముదాయించాడు.

ఇక్కడ తన పాచిక పారదనుకొంటూ, గోనెగాడు ముందడుగు వేశాడు. రోడ్డు మీద నడుస్తూండగా వాడి మనస్సులో ఏదో ఆలోచన మెరిసింది "ఎందుకీ తిరగడం? కాళ్ళు నొప్పులు, కంఠశోష! ఆ ఖరయ్య ఏదో కూలిపని చూపిస్తానన్నాడు. అది సేసుకోక ఎందుకొచ్చిన తిరుగుడు! రేపెల్లి ఆ అయ్యనే బతిమాలుకొంటాను." అని తలుచుకొని ఉత్సాహపడ్డాడు.

వాడు మన్నాడు శాయాజీ ఇంటికి వెళ్ళేడు "అయ్యగారూ!" అంటూ పిలిచేడు.

"ఎవడురా వాడు!" అనుకుంటూ శాయాజీ ఇవతలకి వచ్చేడు.

"నేనండి అయ్యగారూ! నిన్న ముష్టికొత్తే తమరు కూలి ఇప్పిత్తానన్నారు కాదంటండి అయ్యగారు!"

"నువ్వట్రా! బుద్ధిమంతుడవే? చెప్పిన మాట కాస్త తలకి పట్టించుకొన్నావే! అయినా అంత అతాత్తుగా ఏమి కుదురుతుందిరా, నీమొహం! అయినా ఉండు కనుక్కొని వస్తాను. నువ్వు ఇక్కడే గుమ్మం దగ్గర కూర్చో!" అంటూ శాయాజీ ఇంటిలోకి వెళ్ళి తువ్వాలు పైమీద వేసుకొని బయలుదేరాడు.

అతనికొక క్రల అడితె ఉంది. బొగ్గుల బస్తాల వ్యాపారం కూడ ఉంది. కట్టెలు కొట్టేవాళ్ళు, కూలికి మోసుకుపోయే వాళ్లు అంతా అయిదారుగురున్నారు.

అడితికి వెళ్ళి తక్కిన వాళ్ళతో సంప్రతించేడు. వాళ్ళు "మావాళ్ళే పని పాట్లు లేక అల్లాడుతూ ఏదో ఒక పనికోసమని ఎదురుచూస్తున్నారు. ఇక్కడ వేరేవాళ్ళకి పనెక్కడ కుదురుతుందండి" అని అతని ఆలోచనలను త్రోసిరాజన్నారు.

శాయాజీ ఇంటికి వచ్చేడు. జరిగినదంతా గోనెగాడితో చెప్పి లాభమేమిటని 'ఒరేయి ఇప్పుడు పనేమీ లేదు పోరా!" అని ఒక్క ముక్కలో తేల్చాడు.

గోనెగాడునిర్ఘాంతపోయాడు. కొండంత ఆశా కుంగిపోయింది. కాని ధైర్యం పుంజుకొన్నాడు. మాటాడకుండా బయలుదేరేడు. తలలో ఆలోచనలు రేగేయి. 'కొత్త రోడ్డేత్తున్నారు. అక్కడ పని దొరక్కపోతుందా! సూత్తాను కాదూ!" అనుకొంటూ నడక జోరుచేశాడు.

వాడు కొత్త రోడ్డు వేసేచోట కంట్రాక్టరుని కలుసుకొన్నాడు. కాని ప్రయత్నం వృధా అయింది. అయినా పట్టు విడవదలుచుకోలేదు. మార్కెట్టుకి బయలుదేరేడు.

మార్కెట్టులో కూలీలంతా బుట్టలు నెత్తిని బోర్లించుకొని తిరుగుతున్నారు. గోనెగాడు అక్కడికి వెళ్లి వాళ్ళతో తన గోడు చెప్పుకొన్నాడు. వాళ్ళలో ఒక్కడూ సానుభూతి కనబరిచినవాడు కనబడలేదు. పైగా వాళ్ళు "మేమే పని పాట్లు లేక కొటాడిపోతూంటే నువ్వొకడివి మధ్యని మాకు పోటీగా బయలుదేరావ్! దయసెయ్! ఎల్లోస్! ఎల్లు! తన్నులు తినగలవు!" అన్నారు.

ఇది కాదనుకొంటూ గోనెగాడు రాయపురం హార్బరుకి బయలుదేరేడు. అక్కడ గేటుదగ్గిర ఒకపోలీసు కాపలా ఉన్నాడు.

గోనెగాడు "అయ్యా! ఏదో ఓడల మీద కూలినాలి సేసుకొని పొట్ట పోసించుకొంటానండి బాబయ్యా!" అన్నాడు.

"పోరా, పో! ఇక్కడ దొంగతనం చెయ్యడానికి వచ్చేవట్రా?" అన్నాడు. పోలీసు.

'కాదండి అయ్యా!" అంటూ వాడు చొరవగా లోపలకి అడుగు వేసేడు.

పోలీసు గోనెగాడి మెడపట్టి గెంటిన గెంటుకి వాడు వెళ్లి రోడ్డుమధ్యని పడ్డాడు.

'ఇది లాభంలే'దనుకొంటూవాడు రైలు స్టేషన్‌కి బయలుదేరేడు.

రైలుస్టేషన్ చేరుకొని ఎట్లాగో ప్లాట్‌ఫారమ్‌మీదికి చొరబడ్డాడు.

ఎవరో ఒకాయన పెద్దట్రంకు పెట్టె పక్కని నిల్చుండగా, గోనెగాడు "బాబయ్యా! కూలి సెప్తారా అండి" అన్నాడు.

"ఈ పెట్టెను గేటవతలకి తీసుకువెళ్లాలి!"

"సిత్తం బాబయ్యగోరు! ఒక అణా దయచేయించండి!"

ఆ పెద్దమనిషి సాయం చెయ్యగా గోనెగాడు పెట్టెని తల మీదికి ఎక్కించేడు.

ఇంతటిలో లైసెన్సు కూలి ఒకడు వచ్చి గోనెగాడితో 'ఎవరు నువ్వు?' అన్నాడు.

"నేను కూలీని!"

(56-వ పేజీ చూడండి)


## నపుంసకతైలం

అంగ. నరములు బలహీనత చెంది చిన్నదైన తిరి యధాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతిచెందిన గ్యారంటీమందు. 1 సీసా రూ 10/- వి. పి. రూ 1-0-0.

## గర్భనిరోధిని

అనేక వేలమందిచె వాడబడి, నమ్మకంగా గుణంయిచ్చినదని నిర్ధారణ అయినమందు. సంతాన నిరోధమునకు ప్రభుత్వంవారుకూడా ప్రచారముచేయుచున్నారు. శరీరారోగ్యమునకు ఏమాత్రం భంగంలేని 48 సంవత్సరములు ప్రఖ్యాతి గలమందు. స్త్రీలు బహిష్టు సమయములో సేవించిన యికమీదట గర్భమురాదు. 1 సీసా రు 10/-లు. వి. పి. ఖర్చు రు 1/- కావలసినవారు రు 1/- ముందుగా పంపేది.

డాక్టర్ రత్నం సన్సు మెడికల్ హాల్, మలకపేటబిల్డింగ్సు, హైదరాబాదు (దక్కన్)

# అతకని బతుకులు

(17-వ పేజీ తరువాయి)

యికంగా చూస్తూ మందహాసం చేసింది! ఆ కొండకొనకేసి వేలెత్తి చూపింది. కళ్లు గట్టిగా మూసుకున్నాను; కనుకొలుకుల్లో నిలిచిన నీళ్లు బొటబొట కారినై.

తోయి నీడలా వెంటాడుతున్నది; శకుంతల గోడలా అడ్డునిలబడి వెక్కిరించింది. రాధ జాలిగా చూసింది. సాలోచనగా ఆకాశంలోకి చూశాను. పైన పక్షులు 'కీచు' మని కూసి వెళ్లిపోయినై, గుండె లదిరిపోయేట్టు. భయంవేసి, వంటింట్లోకి వెళ్ళి కూర్చున్నాను. అమ్మ అన్నం వండుతున్నది.

"ఇక, అది పిచ్చిదైపోతుంది" అన్నది అమ్మ, విచారంగా; నేను దిగులుగా తల వంచుకున్నాను.

"ఇంతకూ వాడి రాత; వాడు జన్మలో సుఖపడ్డ దృష్టాంతులే - ఆ కష్టం కున్నదేమో ఒకరోజు తేస్తే, ఒకరోజు మూలుగుతుండేను; కన్నకూతురికేమో ఇట్లా అయిపోయేను" అన్నది, మళ్ళీ అన్నం మెతుకు పట్టి చూస్తూ.

"పోనీ, శకుంతలకి మళ్లీ పెళ్లి చెయ్యకూడదూ?" అన్నాను, ప్రశ్నార్థకంగా చూస్తూ. అమ్మ ఒక్కక్షణం నా వంక నిర్ఘాంతపోతూ చూసింది.

"చేస్తాడేమోలే - ఏం, ఎంతమంది చేసుకోటం లేదు గనక?" అన్నది, ఆఖరికి.

"అం - లేకపోతే, ఏం తప్పు చేసిందని ఇప్పుడే దానికి వైధవ్యం?" అన్నాను, కోపంగా; అది ఎవరిమీదనో నాకే అవగతం కాలేదు.

"దాని తప్పేముంది? - దాని రాత" అన్నది అమ్మ, నిట్టూర్చి. నేనుమాట్లాడ్లేదు.

"రేపు వీరా తమ్ముడూ, వాళ్లు అక్కడికి వెళ్తున్నారట్నే?" అన్నాడు నాన్న, అప్పుడే సరాసరి ఎక్కణ్ణుంచో వంటయింట్లోకి వచ్చి.

"తప్పేముంది? జరగవలసిన తతంగమంతా జరగొద్దూ?" అన్నది అమ్మ, నిశ్చలంగా. నాన్న దొడ్లోకి వెళ్లాడు, కాళ్లు కడుక్కునేందుకు.

శకుంతలకూ, నాకూ మధ్య ఏనాడో అగాధం ఏర్పడ్డది; ఇక, శకుంతల్ని మర్చిపోవాలి. హృదయాన్ని పరిశోధించుకున్నాను: శకుంతల రూపం మాసిపోతున్నది. ఆ స్థానంలో రాధ నిలబడి చిలిపిగా, సిగ్గుగా నవ్వుతున్నది. శకుంతల మాటలకు తన్మయత్వం చెందిన వీనులు, రాధ మూకభాషకు పరవశమైపోతున్నై.

వంటింట్లోంచి లేచివచ్చి, వాకిట్లో కూర్చున్నాను. పైన తారలు నవ్వుకుంటున్నై.

"ఇదుగో - కనకాంబరాలు మూట కట్టి ఇక్కడ పెడుతున్నాను, మంచులో; మరిచిపోయేవు" అన్నది అమ్మ, రాత్రి భోజనాలైంతర్వాత నిద్రపోయేటప్పుడు. నేను గదిలోకి వెళ్ళి, అన్నీ సిద్ధంగా ఉన్నయ్యో లేదో చూసుకుంటున్నాను.

"పొద్దున్నే వెళ్తున్నావట్రా?" అన్నాడు నాన్న; పడుకోబోతూ. 'ఊ' కొట్టాను.

రాధ నా చెవిలో సంగీతం పాడింది; తలకాయెత్తి చూశాను. గోడమీది ఫొటోలో రాధ మందహాసం చేసింది. వాకిట్లో పడుకుని, తియ్యటి ఊహల్తో, పైవంక చూడటం మొదలుపెట్టాను.

నిజంగా, ఎవరి జీవితాలు ఎట్లా వెళ్ళిపోతయ్యనేది పరమ రహస్యం. శకుంతల బోర్లపడి, వెక్కి వెక్కి ఏడవటం గుర్తుకొచ్చింది దిండులో ముఖం దాచుకుని, గట్టిగా కళ్లు మూసుకున్నాను. సన్నగా చల్లనిగాలితెర నామీదుగా జారిపోయింది.

తిరిగి తెల్లవారింది. కాఫీ తాగి స్టేషనుకు బైలుదేరాను, అమ్మ యిచ్చిన కనకాంబరాల మూట సంచీలో పెట్టుకుని.

"వెళ్ళగానే ఉత్తరం వ్రాయి; అందర్నీ అడిగానని చెప్పు" అన్నది అమ్మ; తలకాయూపాను.

"వెళ్ళొస్తా, నాన్నా" అన్నాను, మెల్లిగా.

"మంచిది నాయనా" అన్నాడు నాన్న, కూర్చున్న కుర్చీలోంచి లేచి.

రైలు బయలుదేరటానికింకా అరగంట ఉన్నది, నేను స్టేషనుకు వెళ్ళేసరికి. టికెట్టు కొనుక్కుని ప్లాటుఫారం మీద పచార్లు చెయ్యటం మొదలుపెట్టాను, సిగరెట్టు కాల్చుకుంటూ.

అకస్మాత్తుగా గుర్తొచ్చింది; మామయ్యావాళ్లు యీ రైల్లోనే శకుంతల అత్తవారింటికి వెళ్తారు. నా హృదయంలో గొడ్డళ్లాడినై. ఆర్ద్రనయనాల్తో కళ్లెత్తి రోడ్డువేపు చూశాను. శకుంతల బండి దిగుతున్నది; వెనకనే అత్తయ్య దిగింది. మామయ్య సామాను చేతపట్టుకుని ముందు నడుస్తున్నాడు. నా సంచీలోకి చూశాను; తడిగుడ్డమూటలోంచి కనకాంబరాలు రకరకాలుగా విరిసి నవ్వినై. ఆ క్షణం శరీరమంతా జలదరించింది; నామీద నాకే ఒళ్ళు తెలీని కోపం వచ్చి సిగరెట్టు విసిరేశాను, ఉదయపు ఎండలో మెరిసిపోతూ బారులు దీర్చిన రైలుపట్టాల అవతలకి. కళ్లు గట్టిగా తెరిచి సంచీలోకి చూసుకున్నాను; కనకాంబరాలు విరగబడి నవ్వినై; వాటివెనక రాధ నునుసిగ్గుతో మందహాసం చేసింది. పిచ్చెక్కి ఎదురుగుండా చూశాను; ప్లాటుఫారంమీదికి శకుంతల తల్లి వెనకనే ప్రవేశించింది. ఎందుకనో ఎదటబడటానికి మనస్కరించలేదు. వెయిటింగ్ రూములోకి వెళ్లి బల్లమీద కూర్చున్నాను, పైన గిర్రున తిరుగుతున్న 'ఫాను' వంకే చూస్తూ.

[అయిపోయింది]

# ★ సోదరమానవుడు ★

(19-వ పేజీ తరువాయి)

"ఇక్కడ లైసెన్సుకూలీలేకాని మిగతా వాళ్ళు రాకూడదని తెలీదూ"

గోనెగాడు నవ్వేడు.

"మేము లైసెన్సు ఊరికే కట్టుకొంటున్నామనుకొన్నావా?" అన్నాడు పోర్టరు.

"అదంతా నాకెందుకు!" అన్నాడు గోనెగాడు.

"మొదట పెట్టె నక్కడదింపు! దింపు అంటే!"

గోనెగాడు పెట్టెను దింపదలుచుకోలేదు. పైగా అది బరువు పెట్టె!

లైసెన్సు కూలీ తోడికూలీలను ముగ్గురను పిల్చేడు. వాళ్ళు వచ్చేరు. అందరూ కలిసి గోనెగాడి నెత్తిమీది పెట్టెని బలవంతంగా కిందికి దించేరు.

"నిన్నిక్కడ ఎవరు అడుగు పెట్టనిస్తున్నారురా?" అన్నాడు ఒక పోర్టరు.

"ఇక్కడ తేరగా డబ్బులు దొరకుతాయనుకొన్నావట్రా యెదవా?" అన్నాడు మరొకడు.

గోనెగాడు ఏదో జవాబుచెప్పబోయేడు.

"మొదట ప్లేటుఫారం దాటి అవతలకి పో!" అన్నాడు ఇంకొక కూలీ.

'కదలడేమి!' అంటూ ఒక పోర్టరు గోనెగాడిని మెడపట్టుకు గెంటేడు.

వాడు వెనక్కి తిరిగి చూస్తూండగా మరొకడు "ఇంకా చూస్తాడు!" అంటూ మరొక గెంటు గెంటేడు. మూడోవాడు వచ్చి గెంటిన గెంటికి గోనెగాడు వెళ్ళి కటకటాల దడిమీద పడ్డాడు. తల మోసింది. నెత్తిని చేతులు పెట్టుకొని కూలో పడిపోయేడు. ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Madras.